**రంపచోడవరం/సెప్టెంబరు 20:** ప్రభుత్వం చేయుచున్న చట్టాలుగాని అమలుచేయుచున్న పథకాలు స్థానిక సంస్థలకు పూర్తిగా తెలియజేయవలసిన భాద్యత అందరిమీదా ఉన్నదని రాష్ట్ర శాసన మండలి డిప్యూటి చైర్మన్ శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు.

శుక్రవారం రంపచోడవరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో పాలకవర్గ సమావేశము జరిగినది. ఈ సందర్భముగా శాసన మండలి డిప్యూటి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మరియు కేంద్రప్రభుత్వం అమలు చేయుచున్న పథకాలుపై సమావేశాలలో పూర్తిగా చర్చించాలని అన్నారు. ఈ సందర్భముగా అరకు యంపి జి.మాధవి చర్చల్లో పాల్గొంటూ గిరిజన విధ్యార్ధులు పై చదువులు చదువుకొనే విధంగా ప్రభుత్వము అందించుచున్న రాయితీలను వారికి తెలియజేయాలన్నారు. డిజిటల్ తరగతుల గురించి మాట్లాడుతూ డిజిటల్ తరగతులపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగ గిరిజనులకు విధ్యా, ఆరోగ్యము విషయముపై అవగాహణ కల్పించాలని యంపి జి.మాధవి అన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో డ్రాపౌట్లు తగ్గేవిధంగా కృషిచేయాలని అన్నారు. ఆర్వో ప్లాంట్లు గురించి ఆమె మాట్లాడుతూ ఆర్వో ప్లాంట్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏజన్సీ ప్రాంతంలో రక్తహీనత ప్రబలకుండా పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆమె కోరారు. ఈ సందర్భముగా శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు విధ్యా అంశముపై మాట్లాడుతూ గిరిజన పాఠశాలలో పేరెంట్ కమిటీలను ఏర్పాటు చేయడంతోపాటూ వారికి పాఠశాలకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో మరుగుదొడ్లు విధ్యార్ధులు సరిగ్గా వినియోగించుకొనేలా చూడాలన్నారు. తలిదండ్రుల సహకారంతో పాఠశాలలను సరిగా నడపాలని సూచించారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు కార్మికులకు సర్వశిక్షాభియాన్ నిధుల నుండి వారికి చెల్లించవలసిన వేతనాలను చెల్లిస్తే బాగుంటుందన్నారు. శాసన మండలి సభ్యులు శ్రీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంకనూ ఐటిడిఏ పరిధిలో కొన్ని పాఠశాలలు పక్కా నిర్మాణాలు నిర్వహించడం లేదని వాటిపై దృష్టిపెట్టి పక్కా నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఆశ్రమపాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులను వసతి గృహ వార్డెన్లుగా నియమిస్తున్నారని వాటివలన ఉపాద్యాయులకు వారి వారి సబ్జక్టులలో ఏకాగ్రత ఉండదని ప్రత్యేకంగా వార్డెన్లను నియమించాలని ఆయన కోరారు. శాసన మండలి సభ్యులు ఆర్.సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వము కేంద్రప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలు అమలు చేయుచున్నాయని వాటిగురించి ప్రజలకు అవగాహన కల్పించవలసిన భాద్యత అధికారులపై ఉందన్నారు. ఎవరైనా ఆర్ధిక ఇబ్బందుల వలన పైచదువులు చదవక పోతే తనకు తెలియజేయాలని వారిని పై చదువులు చదివించే భాద్యత తీసుకుంటానని శాసన మండలి సభ్యులు శ్రీ ఆర్ సూర్యారావు సభాముఖంగా తెలియజేసారు.

రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి యన్ ధనలక్ష్మి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో ఓవర్ హెడ్ టాంకులు లేకపుతున్నాయని అన్నారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు శ్రీ పి పూర్ణచంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ప్రాంతంలో ఉన్న గిరిజన ప్రాంతాలవారు పనులకోసం రంపచోడవరం రావలసి వస్తుందని ఒక అధికారిని ప్రత్తిపాడు నియోజకవర్గంలో నియమిస్తే బాగుంటుందని ఆయన అన్నారు. గిరిజన ఫెస్టివల్ ను ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని గిరిజన గ్రామాల్లో నిర్వహించాలని ఆయన అన్నారు. విధ్యుత్ శాఖ సమీక్షలో శాసన మండలి సభ్యులు శ్రీ సోము వీర్రాజు మాట్లాడుతూ దీన్ ధయాల్ పథకంలో సబ్ స్టేషన్ల నిర్మాణాలతో పాటూ మిని ట్రాన్సుఫారంలు ఏర్పాటు చేయాలన్నారు. అధేవిధంగా ఐసిడియస్ గురించి చర్చించేటప్పుడు శాసన మండలి సభ్యులు సోమూ వీర్రాజు మాట్లాడుతూ కోడి గుడ్డు **45-50**గ్రాములు బరువుండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యురాలు శ్రీమతి టి.రత్నాభాయి

పాల్గొన్నారు. పాలకవర్గ చైర్మన్ మరియు జిల్లా కలెక్టరు శ్రీ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో పథకాలపై అవగాహన మరియు వాటిని తెలియజేయకపోవడం వలన ప్రభుత్వం అమలు చేయుచున్న సంక్షేమ పథకాలు వారికి చేరలేకపోతున్నాయన్నారు. కలెక్టరు ఈ సంవత్సరం డిశంబరు 20వ తేదీన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పాలకవర్గ సమవేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులందరు డిశంబరు 1వ తేదీకల్లా ఆయా శాఖలకు సంబంధించి నోట్సులను తయారు చేసి సమర్పించాలన్నారు. డిశంబరు 5వ తేదీకల్లా పాలక మండలి సభ్యులతో పాటూ ప్రజా ప్రతినిధులతో నోట్సు వివరాలను తెలియజేస్తూ వారి సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులకు ఆయా ప్రాంతాలలో ఉన్న సమస్యలు అవసరాలు భాగా తెలుస్తాయని వారి సలహాలతో అజెండా తయారుచేస్తే బాగుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వం అనేక సంక్షేమ పధకాలు అమలు చేయుచున్నాయని గ్రామవాలంటీర్లు, గ్రామ సచివాలయాలను మమేకంచేసి ఈ పధకాలను ప్రజలలోకి తీసుకుపోవాలన్నారు. గిరిజన ప్రాంతాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు గాని ఉద్యోగులు గాని సమయానికి హాజరు కావాలన్నారు. అభివృద్ధి పథకాలలో అటవీశాఖ సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి జాయింటు కలెక్టరును నియమించడం జరిగిందని ఆయన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారన్నారు. వైయస్ ఆర్ భరోసా కార్యక్రమం, పియం ఫసల్ భీమా జాగ్రత్తగా అమలుచేయాలన్నారు. అధేవిధంగా ఐసిడియస్ ప్రోజెక్టు క్రింద మధర్ కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటూ పోషణఅభియాన్ గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు.

ఐటిడిఏ ప్రోజెక్టు అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు, బడ్జెట్ సమావేశాలు, వరదల వలన సమావేశము కొంత ఆలస్యంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఐటిడిఏ ప్రోజెక్టు పరిధిలో త్రాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. శిశుమరణాల గురించి ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో శిశు మరణాల రేటు జిల్లా స్థాయి కంటే తక్కువగా ఉన్నదని ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం వలన సాధ్యమైందన్నారు.

ముందుగా ఈ సమావేశంలో సెప్టెంబరు 15వ తేదీన దేవీపట్నం మండలం కచ్చులూరు వద్ద జరిగిజన బోటు ప్రమాదంలో మరణించిన వారికి సభ రెండు నిమిషాలపాటు లేచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశంలో వివిధ శాఖ అధికారులు తమ శాఖ అమలు చేయుచున్న కార్యక్రమాల గురించి తెలియజేసారు. ఈ సమావేశంలో డి.యఫ్.ఓ. శ్రీమతి నందిని సలారియా, యస్ఈ ట్రాన్సుకో శ్రీ సత్యనారాయణరెడ్డి, గ్రామీణ నీటి సరఫరా యస్ ఈ శ్రీమతి గాయత్రీ దేవి, ఐసిడియస్ పిడి సుకజీవనరావు, ఆర్డీఓ బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.